AP 4PG 25 12 2024 WEDNESDAY qxp_Layout 1 24-12-2024 11:26 PM Page 1





అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక




అనంతపురం 5
శ్రీ సత్యసాయి
బుధవారం 25 - 12 - 2024

# ఘనంగా క్రిస్మస్ వేడుకలకు సిద్ధమైన పి.యాలేరు లూర్ధుమాత దేవాలయం

- నేడు సర్వలోక రక్షకుడైన య్నేక్రీస్తు పుట్టినరోజు వేడుకలు
- పి .యాలేరులో యేసు ప్రభువు బిడ్డలకు దైవ సందేశాన్ని అందిస్తున్న ఫాదర్
- క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన వైస్ ఎంపీపీ నీలిమ అధిక రెడ్డి
- పి .యాలేరులోనే ఏసుప్రభువు యొక్క దైవ సన్నిధికి
- పెద్ద ఎత్తున తరలివచ్చిన ఏసుప్రభువు బిడ్డలు





ఆత్మకూరు, డిసెంబర్ 24 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం స్థానిక మండల పరిధిలోని పి. యాలేరు గ్రామంలో ఏసుక్రీస్తు పుట్టిన సందర్భంగా ఆత్మకూరు మండల వైస్ ఎంపీపీ నీలిమారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై దైవ సందేశంలో పాల్గొన్నారు. ఏసుప్రభు పుట్టినరోజు సందర్భంగా లూర్దు మాత దేవాలయన్ని అంగరంగ వైభవంగా విద్యుత్ కాంతులతో దేవాలయ ఫాదర్ భాస్కర్ క్రిస్మస్ వేడుకలకు లూర్దు మాతా దేవాలయాన్ని ముస్తాబ్ చేశారు. అనంతరం దేవాలయ ఫాదర్ భాస్కర్ దైవ సందేశాన్నిస్తూ ఈ క్రిస్మస్ వేడుకలకు పి . యాలేరులో లూర్దు మాత దేవాలయ సన్నిధికి ప్రజలు చుట్టుపక్కల గ్రామాల నుండి అలాగే సుదూర ప్రాంతాల నుంచి క్రిస్మస్ వేడుకలకు పెద్ద ఎత్తున తరలిరాడం చాలా ఆనందంగా ఉందిని దేవాలయ ఫాదర్ భాస్కర్ అన్నారు. ఏసుప్రభు పుట్టినరోజు సందర్భంగా లూర్తు మాత దేవాలయ ఫాదర్ దైవ సన్నిధికి తరలివచ్చిన యేసు బిడ్డలకు పెద్ద ఎత్తున దైవ సందేశాన్ని కూడా ఇచ్చారు. అదేవిధంగా పి యాలే-రు గ్రామం నందు ఒక విలువైన పద్ధతి దేవుని యెడల విశ్వాస గ్రామమైన ఏసుప్రభు యొక్క పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నాము. 1918 సంవత్సరం నుండి పి .యాలేరు గ్రామం నందు దాదాపు 300 సంవత్సరాల క్రితం నుండి ఏసుక్రీస్తు యొక్క విశ్వాసంతో ప్రాచుర్యమైన ప్రాంతంగా పి.యాలేరు ప్రసిద్ధి చెందింది. ఎందుకనగా ఇక్కడ దేవుని యెడల విశ్వాసం అనేది ఒక ప్రత్యేకమైనది గా ఉంది. ముఖ్యంగా పిల్లల విద్య పట్ల, పెద్దల గౌరవం పట్ల ,దేవుని యెడల విశ్వాసం పట్ల,ఈ మూడు కూడా చక్కగా ఉన్నాయి. నాగరికత కాకుండా విశ్వాసం పట్ల భారతీయ సాంప్రదాయం పట్ల మనం విశ్వాసాన్ని వ్యక్తపరు-స్తుంటారు. ఈనాడు దేవుడే మానవుడై పుట్టినరోజు క్రిస్మస్ పండుగ అంటూ ఉంటాం క్రీస్తు జననం ఈ క్రీస్తు ఎవరంటే దైవ కుమారుడని విశ్వసిస్తూ ఉన్నాం దేవుడు అనేది అందరికీ తెలుసు అందరికీ ఒకే ఒక్క భగవంతుడు ఏసుప్రభు కానీ దేవుని ముఖాముఖి చూసిన వాళ్ళు చాలా అరుదు కానీ ఆ భగవంతుడే ప్రేమ కలిగి మానవ రూపాన్ని దాల్చి మన మధ్య మన కోసం త్యాగం చేసి మనకు రక్షణ ఇచ్చినటువంటి వాడు ఆ ఏసుప్రభు వని గట్టిగా నమ్ముతూ ఉన్నాం ఆ నమ్మకమే మనందరిని కూడా ఇక్కడ సర్వలోక రక్షకుడైన యేసు అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈరోజు యేసు యొక్క యొక్క పుట్టినరోజును పవిత్రమైన దినాన్ని భావిస్తున్నాం , పెద్ద ఎత్తున జరుపుకుంటున్నాం అంతేకాకుండా మన భారతీయ సాంప్రదాయ ప్రకారంగా విశ్వాసం అనేది చాలా గొప్పది అందుకే మేము కూడా ఎంతో ఆనందంగా కుటుంబ పరంగా మా సహోదరులైన బంధుమిత్రులు ఇక్కడికి వచ్చి సంతోషాన్ని పంచుకుంటూ ఉంటారు. అనగా మొట్టమొదటిది క్రీస్తు జననం, రెండవది ప్రభు యొక్క రక్షణ, ప్రభు యొక్క శాంతి ప్రభువు యొక్క ప్రేమ, మూడవది కుటుంబం యొక్క ఆవశ్యకత గురించి కుటుంబం యొక్క ఆశీర్వాదం అని అందుకే ఈ యొక్క యేసు సన్నిధిలో దేవుని యొక్క ప్రేమను పొందుతూ ఉన్నాం అందుకే ఈరోజు ఏసు యొక్క పుట్టిన రోజులు ఎంతో పవిత్రంగా భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకుంటున్నాం అదేవిధంగా ఏసుప్రభు నాటికి నేటికి అందరికీ ఆరాధ్య దైవం, దయమాయుడు, కరుణామయుడు, శాంతిదూత, త్యాగశీలి ఆయన యేసు యొక్క ప్రేమను మన యడల పవిత్రమైనదిగా భావిస్తున్నాం యేసు యొక్క పుట్టినరోజు సందర్భంగా దేవుడి యొక్క వాక్యములను మనతో పంచుకోవడానికి ఆత్మకూరు మండలం ఎంపీపీ నీలిమ అధిక రెడ్డి వారు ఈమె దైవ సన్నిధిలోనైతేనేమి ప్రజా సమస్యల పట్ల అయితే నేమి, చక్కగా ప్రజాసేవ చేస్తుందనాడని ఆమెకు ఆమె సాటి ఈరోజు మనమంతా ఇక్కడ ఈ దైవ సన్నిధిలో కరుణామ-యుడు, శాంతి దూత అయిన ఏసుప్రభు యొక్క పుట్టినరోజు సందర్భంగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకోవడం అనేది చాలా ఆనందంగా ఉంది

## గంజాయి కట్టడి కోసం ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు

- గంజాయి రహిత జిల్లాగా చేయాలన్నదే ప్రదాన సంకల్పం
- గంజాయి మూలాలు లేకుండా నిఘా పెట్టి చర్యలు తీసుకునేందుకు రంగంలోకి ప్రత్యేక బృందాలు
- నిర్మాణుష్య ప్రాంతాలలో సైతం జల్లెడ పట్టేందుకు డ్రోన్లు ఎగురవేత
- ఇతర రాష్ట్రాల నుండీ వచ్చే రైళ్లలో డాగ్ స్క్వాడ్ బృందాలతో తనిఖీలు



అనంతపురం, డిసెంబర్ 24 (అనంత ప్రభ)
గంజాయి మూలాలను కనిపెట్టేందుకు సి.ఐ, ఎస్సైల ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ బృందాలు జిల్లాలో గంజాయి వినియోగం...క్రయ విక్రయాలు, అక్రమ రవాణా, నిల్వలు గుర్తించేందుకు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. పోలీసు జాగిలాల సహాయంతో రైల్వే స్టేషను, ఆర్.టి.సి కాంప్లెక్స్, పార్సిల్ సర్వీసు, ట్రాన్స్ పోర్టు కార్యాలయాలు, కార్గో సర్వీసులు, గొడౌన్లు, లాడ్జిలలో ముమ్మర వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. గంజాయి క్రయ విక్రయాలు జరిగేందుకు అవకాశం ఉన్న అనుమానిత ప్రాంతాలలో క్షుణ్ణంగా సోదాలు చేస్తున్నారు. గంజాయి అక్రమ రవాణాకు అవకాశం ఉన్న మార్గాల్లో ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టి, ఆర్టీసీ బస్సులు, లారీలు, కార్లు, స్టేజి క్యారియర్, ఇతర వాహనాలను క్షుణ్ణంగా చెక్ చేస్తున్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు వాహన తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటున్నారు.

**తాడిపత్రిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ు జిల్లా ఎస్పి**

తాడిపత్రి పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పి శ్రీ పి జగదీష్ సూచించారు. అల్లర్లు, గొడవలకు తావుండరాదన్నారు. పోలీస్ మూమెంట్స్ బాగా పెంచాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ ప్రతీ రోజు నిర్వహించి ప్రజల్లో భద్రతాభావాన్ని పెంచాలన్నారు. రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై పక్కాగా చర్యలుండాలన్నారు. మట్కా, పేకాట, తదితర అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు. గంజాయి, తదితర మత్తు పదార్థాలపై నిఘా ఉంచాలన్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన చేయాలన్నారు. చోరీలకు అడ్డుకట్ట వేస్తూనే ఇదివరకే జరిగిన నేరాలలో రికవరీలు పెంచాలన్నారు. శివారు కాలనీలలో డ్రోన్లు ఎగురవేసి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. అనంతరం పోలీసు క్వార్టర్స్ ను సందర్శించి పరిశీలించారు. జిల్లా ఎస్పీ నిర్వహించిన వార్షిక తనిఖీలో తాడిపత్రి డీఎస్పీ రామకృష్ణుడు, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, సబ్ డివిజన్ సి.ఐ లు శివగంగాధర్ రెడ్డి, రామసుబ్బయ్య, ఈరన్నలు ఉన్నారు.

## సిపిఐ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయండి...
## సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి కేశవరెడ్డిపిలుపు



కూడేరు, డిసెంబర్ 24 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని సిపిఐ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని, సిపిఐ జిల్లా కార్యదర్శి బి కేశవరెడ్డి. పిలుపు నిచ్చారు, మంగళవారం.ఆయన కూడేరు లో విలేకరులతో మాట్లాడుతూ.డిసెంబర్ 26వ తేదీన దేశవ్యాప్తంగా సిపిఐ పార్టీ శతవార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని అందులో భాగంగా కార్యచరణ సమావేశాన్ని.నిర్వహించుకుంటున్నామన్నారు. కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26, 1925 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్ లో ప్రారంభించడం జరిగిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిర్బంధంలో పుట్టి పెరిగిన పార్టీ అన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్రం రావాలని పిలుపునిచ్చినటువంటి ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. దేశవ్యాప్తంగా కష్టజీవులు,శ్రమజీవులు తరపున నిలబడినటువంటి పార్టీ అని అయిన విలేకరులకు తెలియజేశారు,26వ తేదీన అన్ని శాఖల వారీగా ప్రతి నియోజకవర్గ, మండల స్థాయిలో సిపిఐ జెండా పతావిష్కరణ చేసి ర్యాలీ, సభలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా ఈ నెల 31వ తేదీన అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని వామపక్ష పార్టీలు నిరసన కార్యక్రమాలుచేపడుతున్నామన్నారు. జనవరి 2 నుంచి 10వ తేదీ వరకు గత ప్రభుత్వం ఇంటిస్థలాలుఇవ్వలేకపోయారని గత ఎన్నికల్లో టిడిపి పార్టీ పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు, ఇంటి నిర్మాణానికి 4 లక్షలు మేనిఫెస్టోలో పేర్కొనడం జరిగిందన్నారు. ఇంటి నిర్మాణానికి గాను ఐదు లక్షల ఇవ్వాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. కరెంటు చార్జీలు 15 వేల 484 కోట్ల రూపాయలు ప్రజలపై భారం ఎన్డీఏ కూటమి రాష్ట్ర ప్రభుత్వం వేస్తోందన్నారు. ట్రూ అప్ చార్జీల పేరుతో 6 వేల 72 కోట్లు , సర్ చార్జీల పేరుతో 9 వేల 412 కోట్లు ప్రజలపై పన్ను భారం మోపుతున్నారు అని అన్నారు. విద్యుత్ చార్జీల భారాన్నిఉపసంహరించుకునేంతవరకు కమ్యూనిస్టు పార్టీ జనవరి మాసంలో ఉద్యుతం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి ప్రజలపై భారం పడకుండా జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యుత్ చార్జీలు తగ్గించేంతవరకు నిరసన కార్యక్రమాలలో మేధావులు, కార్మిక, రైతులు, వ్యాపార వాణిజ్య వ్యాపారస్తులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పెరుగు సంగప్ప మండల కార్యదర్శి నారాయణమ్మ, సిపిఐ సీనియర్ నాయకులు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంనియోజకవర్గం అధ్యక్షులు మల్ల రాయుడు తదితరులు పాల్గొన్నారు

## అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు




అనంతపురం, డిసెంబర్ 24 (అనంత ప్రభ)
అనంతపురం అర్బన్ బ్యాంక్ చైర్మన్ జె. యల్. మురళి ఆధ్వర్యంలో అర్బన్ బ్యాంక్ నందు క్రిస్ట్ మస్ వేడుకలు అనంత ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన అర్బన్ బ్యాంక్ చైర్మన్ డా జేఎల్ మురళీధర్ ఈరోజు నగరంలోని అనంతపురం సుభాష్ రోడ్డు నందుగల అర్బన్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంకు చైర్మన్ డాక్టర్ జేఎల్ మురళీధర్ గారి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాస్టర్ కె సురేష్ గారు విచ్చేసి ప్రా-ర్థన చేసి తదుపరి కేక్ కట్ చేసి వారు శాంతి సందేశాన్ని తెలపడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పాలకవర్గం మరియు ఉద్యోగస్తుల సహకారంతో అర్బన్ బ్యాంక్ జిల్లాలో తమ సేవలను వేగవంతంగా అందించడం జరుగుతుందని అలాగే ప్రీ క్రిస్మస్ తరపున బ్యాంక్ ఖాతాదారులు డిపాజిట్ దారులు అనంత ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు ఆయన తెలిపాడు చీకటి నుండి వెలుగులోకి తమ జీవితాలను నింపే గొప్ప పండగ కరణజన్ముడైన యేసు ప్రభువు జన్మించిన ఈ వేడుకలు ప్రపంచ దేశమంతా ఘనంగా నిర్వహిస్తున్నాయని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఈ క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ గోల్డ్ బాష డైరెక్టర్లు సుంకర రమేష్ ఎం రామాంజనేయులు రొల్ల భాస్కర్ చింత భాస్కర్ రమణయ్య బ్యాంక్ సీఈవో ఎం విజయభాస్కర్ బ్యాంక్ సిబ్బంది

## పప్పు శనగ పంటలను పరిశీలించిన రైతు సంఘం నాయకులు



యాడికి, డిసెంబర్ 24 (అనంత ప్రభ)
యాడికి మండల పరిధిలోని ఎన్ కొత్తపల్లె గ్రామ పరిధిలోని రైతుల పొలాలలో పప్పు శనగ పంటలను మంగళవారం రైతు సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడు యాదవ్, రైతు సంఘం సీనియర్ నాయకులు శ్రీరాములు, ఓబిరెడ్డి మాట్లడుతూ అకాల వర్షాలు, తుఫానుల వల్ల యాడికి మండల వ్యాప్తంగా పప్పు శనగ సాగు చేసిన రైతులు పంటల దిగుబడి లేక తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు. మండల వ్యాప్తంగా సుమారు 6000 ఎకరాలకు పైగా రైతన్నలు పప్పు శనగ పంటను సాగు చేశారు. రైతు ఎకరాకు 25 వేల నుండి 35 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టి పంటను సాగు చేశారు. అకాల వర్షాలు, తుఫాన్ ల వల్ల పంటకు ఉన్న పూత, పులుపు రెండు పోయాయని ఈ ప్రభావం పంట దిగుబడిపై తీవ్రంగా పడినట్లు రైతులు దిగుబడి లేక తీవ్రంగా నష్ట పోయారని అన్నారు. కొన్ని గ్రామాలలో పంటలు ఎండిపోవడంతో రైతులు పంటలు తొలగించారు. అకాల తుఫాన్ల వల్ల పప్పు శనగ పంటకు తీవ్రంగా తెగుళ్లు ఉండడంతో రైతులు పిచికారి చేసిన తెగుళ్లు అధికమవడంతో రైతులు లక్షల్లో పెట్టుబడి పెట్టి పంట దిగుబడి రాక తీవ్రంగా నష్టపోయామన్నారు. తక్షణమే ప్రభుత్వం పప్పు శనగ రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు గరిడి శివన్న, నియోజకవర్గ అధ్యక్షులు ఆదినారాయణ యాదవ్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, సిపిఐ పట్టణ కార్యదర్శి చిన్న కులాయిరెడ్డి, నారాయణస్వామి, రైతులు కిరణ్, శ్రీనివాసులు మారుతి నాయుడు, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

## హెూమ్ మినిస్టర్ అమి షా వ్యతిరేకంగా ఏర్పాటుచేసిన నిరసనకు బహుజన లాయర్స్ ఫోరం ఆంధ్రప్రదేశ్ సంపూర్ణ మద్దతు



అనంతపురం, డిసెంబర్ 24 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు అందరికీ జై భీమ్ ఈరోజు అనంతపురం మున్సిపల్ ఆఫీస్ ముందర ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమమునకు పార్లమెంటులో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను చులకన చేసి మాట్లాడిన కేంద్ర హెూమ్ మినిస్టర్ అమి షా వ్యతిరేకంగా బహుజన సమాజ్ పార్టీ అనంతపురం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి బహుజన లాయర్స్ ఫోరం ఆంధ్రప్రదేశ్ పూర్తిగా సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ జరగబోవు నిరసన కార్యక్రమాలు మరియు రాస్తారోకో సమావేశాలకు బహుజన లాయర్స్ ఫోరం కూడా పాల్గొంటుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బహుజన లాయర్ షోరూం రాష్ట్ర అధ్యక్షులు బి నారాయణప్ప గారు అనంతపురం బహుజన లాయర్ స్వరం జిల్లా ప్రధాన కార్యదర్శి సి మహేశ్వరి గారు పాల్గొనడం జరిగింది రోజుల్లో

## కమలపాడు గ్రామంలో రెవిన్యూ సదస్సు



యాడికి, డిసెంబర్ 24 (అనంత ప్రభ)
యాడికి మండల పరిధిలోని కమలపాడు గ్రామంలో మంగళవారం రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా యాడికి మండల తహసిల్దార్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ భూ సమస్యలను రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని, ప్రజలు భూ సమస్యలు ఏమైనా ఉంటే వినతి పత్రం అందజేయాలని, వాటిని సాధ్యమైనంత త్వరలోనే పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, తదితర రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వైభవంగా దుర్గాదేవి గ్రామోత్సవం



యాడికి, డిసెంబర్ 24 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలో దుర్గామాత గ్రామోత్సవాన్ని దుర్గమ్మ మాల వేసిన భవానీలు నిర్వహించారు. మంగళవారం వేకువ జామున నే మండల కేంద్రంలోని కోన రోడ్డు నందు వెలసిన శ్రీ చౌడేశ్వరి మాత ఆలయంలో శ్రీ చౌడేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు దాదాపుగా 40 మంది భవానీల ఆధ్వర్యంలో నిర్వహించారు, సాయంత్రం దుర్గాదేవి గ్రామోత్సవాన్ని ప్రత్యేకంగా అలంకరించబడిన వాహనంలో అమ్మవారిని అలంకరించి పురవీధుల గుండా అమ్మవారి భక్తి పాటలతో నృత్యాలు చేస్తూ గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారి గ్రామోత్సవాన్ని చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మాజీ కార్పొరేటర్ శ్రీ పోతులయ్య అనారోగ్యంతో హఠాన్మరణం



అనంతపురం, డిసెంబర్ 24 (అనంత ప్రభ)
అనంతపురము కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ శ్రీ పోతులయ్య అనారోగ్యంతో హఠాన్మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు సతీ సమేతంగా వారి నివాసానికి చేరుకొని, పోతులయ్య గారి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, సంతాపాన్ని తెలియజేస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, అలానే వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, వారికి ప్రఘాఢ సానుభూతిని తెలియజేసారు. స్థానిక కార్పొరేటర్ మరియు వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ ఓబిరెడ్డి గారు శ్రీ పోతులయ్య గారికి నివాళులు అర్పించారు.

## నీట మునిగిన బుగ్గ కోనేరు



ఉరవకొండ, డిసెంబర్ 24 (అనంత ప్రభ)
సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాల గోపురం దిగువన ఉన్న బుగ్గ కోనేరు నీట మునిగింది. కోనే టి లో ఉన్న నంది నోటి గుండానీరు ప్రవహిస్తోంది. ఇది భక్తులను పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. నీటి ఉధృతితో జలపాతాల సవ్వడి చేస్తున్నాయి. ఇది ఇలా ఉండగా బుగ్గ కోనేరునీటితో మునిగిపోయింది. కోనేటిలోని అపరిశుభ్రత నీటిపై తేలాడుతోంది. భక్తులు పర్యాటకులు తొలత శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని, పిమ్మట ఉద్భవలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని అనంతరం ప్రకృతి అందచందాలను ఆస్వాదిస్తున్నారు. బుగ్గ కోనేరు నీటితో మునిగిపోవడంతో భక్తులు ఆ ఛాన్స్ మిస్ అవుతున్నట్లుఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




## ప్రజల సమస్యల పరిష్కార దిశగా రెవిన్యూ సదస్సు

కూడేరు, డిసెంబర్ 24 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని కమ్మూరు గ్రామంలో మంగళవారం రోజున ప్రజా సమస్యల పరిష్కార వేదికగా రెవెన్యూ సదస్సును నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులో ప్రజల నుండి అర్జీలు రూపంలో పలు సమస్యలపై డిప్యూటీ తాసిల్దారు సూర్య ప్రతాప్ యాదవ్ అర్జీలు స్వీకరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 56 అర్జీలు వచ్చినట్లు తెలిపారు, భూములకు సంబంధించి 16 అర్జీలు, హౌసింగ్ కు, 14 అర్జీలు, కొత్త పెన్షన్ల కోసం 26 అ ర్జీలు వచ్చినట్లు తెలిపారు, కమ్మూరు గ్రామం నుంచి బళ్లారి జాతీయ రహదారి లోకి పాత రస్తా కొనసాగించాలని గ్రామస్తులు కోరినట్లు తెలిపారు, తను సాగులో ఉన్న భూమిని,ఇతరులు ఆన్లైన్లో ఎక్కించుకున్నారు, వాటిని ఆన్లైన్లో




తొలగించి నా భూమిని నాకు ఆన్లైన్లో ఎక్కించాలని అర్జీ పెట్టుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సూర్యప్రతాప్ యాదవ్, రీ సర్వే తాసిల్దార్ ప్రసాద్, గ్రామపంచాయతీ సర్పంచ్ చిన్న రంగారెడ్డి, అరవకూరు ప్రెసిడెంట్ మందా రామాంజనేయులు, కమ్మూరు వీఆర్వో రామకృష్ణ, మండల సర్వేయర్ అయేషా సిద్ధికి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడే శ్రీశ్రీ సద్గురు శ్రీ నారాయణ ర్యారూడ స్వామి 51వ రథోత్సవం

బెలుగుప్ప, డిసెంబర్ 24 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా బెలుగుప్ప మండలం స్థానిక మండల పరిధిలోని విరుపాపల్లి గ్రామంలో బుధవారం రోజున 25-12-2024 తేదీన శ్రీ శ్రీ సద్గురు శ్రీ నారాయణ స్వామి తాతయ్య ఆరాధన మరియు రథోత్సవం జరుగును. 25న మర్తాడు మఠాధితులు శ్రీ జ్ఞానమూర్తి స్వాములు చే శ్రీ సద్గురు నారాయణస్వామి ముఠా అధ్యక్షులు ఆలయ పీఠాధిపతి శ్రీ మారాచి సూర్యనారాయణ స్వాములు వారి అధ్యక్షతన పి. లక్ష్మీనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వారి ఆరాధన మరియు రథోత్సవం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి బెలుగుప్ప మండలం పక్క గ్రామాలు, పక్క జిల్లాల నుండి పోరుగు రాష్ట్రాల నుండి తరలివచ్చిన భక్తాదులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను విద్యుత్ తగునీరు అన్నదానం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్వామివారికి ఉదయం 9 గంటలకు రుద్రాభిషేకం, బిల్వార్చన, మహా మంగళ హారతి తీర్థ ప్రసాదాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించబడును. అనంతరం సాయంత్రం 3 గంటలకు కీర్తిశేషులు భీమ్ రెడ్డి వారి కుటుంబ సభ్యులచే గంగా పూజ నిర్వహించబడును. అదే సాయంత్రం 6 గంటలకు రథోత్సవ ఊరేగింపు అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అనంతరం స్వామివారి సన్నిధిలో రాత్రి 12 గంటలకు భజన కార్యక్రమాలు జరుగును. ఈ భజన కార్యక్రమం కు న్యాయ నిర్ణయిదులుగా సంగీత కోవిదులచే ఎంపిక చేయబడిన అయితే చెట్లకు మాత్రమే ప్రోత్సగ బహుమతులు అందజేయడం జరుగుతుంది. ఈ భజన పోటీ ప్రోత్సాహ బహుమతులకు దాతలు రామ సాగరం నకు చెందిన కొమ్మతి మమత భర్త త్రిలోక రెడ్డి (జడ్పిటిసి ) ఈ భజన పోటీలలో పాల్గొను జట్లు ప్రవేశ రుసుముగా 250 రూపాయలు ప్రవేశ రుసును చెల్లించి లక్ష్మీనారాయణ రెడ్డి సెల్ నంబర్ 9493811718 వద్ద




జట్టు పేరు నమోదు చేసుకోవాల్సిందిగా మనవి. ఈ భజన పోటీలలో విజయం సాధించిన ఐదు జట్లకు మొదటి బహుమతి 5000 రూపాయలు రెండవ బహుమతి 4000 రూపాయలు మూడవ బహుమతి 3000 వేల రూపాయలు నాలుగో బహుమతి 2000 రూపాయలు ఐదవ బహుమతి ₹1000 గా సంగీత న్యాయ నిర్ణయితులచే విజయం సాధించిన ఐదు భజన బృందాలకు ప్రోత్సాహ బహుమతులను అందించబడుతుంది. విరుపా పల్లి, పెనకచర్ల ,రామసాగరం, వేల్పుమడుగు, నక్కలపల్లి, తగ్గుపర్తి, ఎర్రగుడి ,బెలుగుప్ప, నారాయణపురం, జయపురం, సిద్ధరాంపురం ,సెట్టూరు, జీడిపల్లి, కళ్యాణదుర్గం, ముదిగల్లు, మామిడాకులపల్లి, పి కొత్తపల్లి ,వై రాంపురం, ఎర్రగుడి, గుండ్లపల్లి, కైరేవు, ఆవులన్న, మరుట్ల 3 కాలనీ జట్లతో పాటు జిల్లాలోని భజన పోటీలలో పాల్గొను ఆసక్తి గల జట్లు ప్రవేశ రుసుము చెల్లించి పాల్గొనవచ్చు. శ్రీ సద్గురు నారాయణస్వామి 51 వ ఆరాధన రథోత్సవం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో పురవీధుల గుండా గుర్రాలు మంగళ వాయిద్యాలు, నంది కోలాటాలచే చెక్కభజన తో ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తల్లి వచ్చి శ్రీ సద్గురు నారాయణస్వామి రథోత్సవాన్ని జయప్రదం చేయవలసినదిగా పీఠాధిపతి శ్రీ మారాచి సూర్యనారాయణ స్వాముల వారు, శ్రీ సద్గురు నారాయణస్వామి రథోత్సవాన్ని జిల్లాలోని తాతయ్య గారి భక్తులు యావన్మందికి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది.

## రైతులకు తక్షణమే పెట్టుబడి సహాయం కింద 20 వేల రూపాయలు ప్రతి రైతుకు తక్షణమే అందించాలి

శింగనమల, డిసెంబర్ 24 (అనంత ప్రభ)
జిల్లారైతుసంఘము విస్తృతస్థాయి కార్యవర్గసమావేశము సీపీఐ జిల్లాకార్యాలయములో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ అధ్యక్షతన జరిగినది
ఈ సమావేశములో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున మాట్లాడుతూ
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024 ఎన్నికలకు ముందు ఎన్ డి ఏ కూటముగా ఏర్పడినటువంటి కూటమి ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు పెట్టుబడి సహాయం కింద 20000 రూపాయల తక్షణ సాయం అందిస్తామని హామీలు ఇచ్చి ఇంతవరకు రైతులకు ఉన్నటువంటి ఖరీఫ్ సీజన్లో గాని రబీసీజన్లో గాని ఎటువంటి సహాయం ఇవ్వకుండా కాలయాపన చేయడం అదేవిధంగా అకాల వర్షాల వలన అనేక రూపాలలో జిల్లాలో అన్ని రకాల పంటలు కూడా నష్టపోవడం జరిగినది పంట నష్టపరిహారం కూడా ఇంతవరకు నష్టపోయిన రైతుకు ఏ ఒక్కరికి కూడా ఇవ్వకుండా కేవలం పంటలను నష్టపోయిన సమయంలో సంబంధిత అధికారులు అక్కడ పోయి హడావిడి చేయడమే తప్ప ఇంతవరకు పంట నష్ట పరిహారాలు ఇవ్వలేదు ఇప్పటికైనా ఇవ్వాలి రైతులకి ఇచ్చిన




హామీ ఏవైతే ఉందో వాటిని తక్షణమే అందించాలని అలాగనే జిల్లాలో అతి కష్టంతో చాలా గ్రౌండ్ వాటర్ లోతైన ప్రాంతం నుంచి నీటిని సేకరించి డ్రిప్ ద్వారా పంటలు పండిస్తున్నటువంటి రైతులకు డ్రిప్పు స్పింక్లర్లు 90% సబ్సిడీతో అందించాలని చిన్న సన్నకారు రైతులకు సబ్సిడీ ద్వారా కార్డు ఎద్దులు బండిని ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గా ఈరోజు డిమాండ్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు వెంకటరాముడు యాదవ్ వన్నా రెడ్డి మరియు కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటీ రామాంజనేయులు జిల్లా ప్రధాన కార్యదర్శి సనప నీళ్లపాళ్ల రామకృష్ణ, జిల్లా నాయకులు వెంకట్రాముడు, రైసంగం మహిళా నాయకురాలు లలితమ్మ రైతు సంఘం జిల్లా నాయకులు రామాంజనేయులు మరియు రైతులు పాల్గొనడం జరిగింది

## ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, డిసెంబర్ 24 (అనంత ప్రభ)
శింగనమల నియోజకవర్గ ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీస్తు జననం శాంతికి సంకేతమని,తన జీవితం,మరణం ద్వారా ఈ లోకానికి సరైన మార్గాన్ని ఏసు ప్రభువు చూపారని తెలిపారు. క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని క్రైస్తవ సోదరీ, సోదరీమనులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మంగళవారం ఎమ్మెల్యే ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రేమ, కరుణకు ప్రతీక ఏసు ప్రభువని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా క్రిస్టియన్ సంస్థలు సేవాతత్పరతతో ముందుకు సాగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ స్వార్థాన్ని వీడితేనే సమ సమాజ స్థాపన సాధ్యమవుతుందని తెలిపారు. సమాజంలో చెడునుపక్కన పెట్టి మంచిని పెంపొందించాలని సూచించారు. ఏసు క్రీస్తు బోధనలు సన్మార్గంలో నడిచేలా చేస్తాయని పేర్కొన్నారు. ప్రపంచ



మానవాళికి శాంతియుతమైన, ప్రేమ పూర్వకమైన జీవన మార్గాన్ని ఉపదేశించి సమాజాన్ని సంస్కరించిన యుగకర్త ఏసు ప్రభువు అని అన్నారు. తన పేరుతో ఒక శకానికి నాంది పలికిన క్రీస్తు చరిత్ర పవిత్రం అని ఆయన జన్మదినం సర్వ మానవాళికీ పవిత్రదినం అని ఎమ్మెల్యే తెలియజేశారు.

## పోతులయ్య మృతి పట్ల అనంత సంతాపం



అనంతపురం, డిసెంబర్ 24 (అనంత ప్రభ)
వైసీపీ సీనియర్ నేత, మాజీ కార్పొరేటర్ సాకే పోతులయ్య మృతి పట్ల వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, వైయస్సార్ సీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి లు సంతాపం వ్యక్తం చేశారు. నగరంలోని నవోదయ కాలనీకి చెందిన మాజీ కార్పొరేటర్ పోతులయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నవోదయ కాలనీలో ఉంచిన పోతులయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబీకులను పరామర్శించారు. అధైర్య పడొద్దని,పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన ఒక మంచి నాయకుడిని కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు.

## అన్నదాతల సమస్యల పట్ల పార్టీ గళం విప్పండి



అనంతపురం, డిసెంబర్ 23 (అనంత ప్రభ)
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధంగా రైతు విభాగాన్ని బలోపేతంకు కృషి చేయడంతోపాటు, అన్నదాతల సమస్యల పట్ల పార్టీ గళం విప్పాలని వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. వైసిపి రైతు విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడిగా నియమితులు కావడంతో సోమవారం పెద్ద ఎత్తున నాయకులతో అనంత వెంకటరామి రెడ్డిని ఆయన స్వగృహంలో నారాయణరెడ్డి కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంత వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈనెల 27వ తేదీన విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. పార్టీలో కష్టపడిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని తెలియజేశారు.

## ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన అనంత



అనంతపురం, డిసెంబర్ 24 (అనంత ప్రభ)
క్రీస్తు జననం శాంతికి సంకేతమని.. తన జీవితం, మరణం ద్వారా ఈ లోకానికి సరైన మార్గాన్ని ఏసు ప్రభువు చూపారని వైఎస్ఆర్సిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి తెలిపారు. క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని క్రైస్తవ సోదరీ సోదరీమనులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రేమ, కరుణకు ప్రతీక ఏసు ప్రభువని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా క్రిస్టియన్ సంస్థలు సేవాతత్పరతతో ముందుకు సాగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ స్వార్థాన్ని వీడితేనే సమసమాజ స్థాపన సాధ్యమవుతుందని తెలిపారు. సమాజంలో చెడునుపక్కన పెట్టి మంచిని పెంపొందించాలని సూచించారు. ఏసు క్రీస్తు బోధనలు సన్మార్గంలో నడిచేలా చేస్తాయని పేర్కొన్నారు. ప్రపంచ మానవాళికి శాంతియుతమైన, ప్రేమ పూర్వకమైన జీవన మార్గాన్ని ఉపదేశించి సమాజాన్ని సంస్కరించిన యుగకర్త ఏసు ప్రభువు అని అన్నారు. తన పేరుతో ఒక శకానికి నాంది పలికిన క్రీస్తు చరిత్ర పవిత్రం.. ఆయన జన్మదినం సర్వ మానవాళికీ పవిత్రదినం అని పేర్కొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి. ఏ. డీ. ఏ లక్ష్మ నాయక్



ఉరవకొండ, డిసెంబర్ 24 (అనంత ప్రభ)
వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలంటూ ఏ డిఏ లక్ష్మీ నాయ క్ తెలిపారు. అనంతపురం జిల్లా బొమ్మన హాల్ మండలంలోని ఉద్దేహాల్, శ్రీధర ఘట్ట వరి కొనుగోలు కేంద్రాలను రాయదుర్గం ఏడిఏ శ్రీ లక్ష్మనాయక్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇప్పటివరకు ఉద్దె హాల్ సొసైటీ ద్వారా 1092 మెట్రిక్ టన్నులు అలాగే శ్రీధర ఘట్ట సొసైటీ ద్వారా 1234 మెట్రిక్ టన్నులు వరి కొనుగోలు కొనుగోలు చేసినట్లు చెప్పారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొనుగోలు ప్రక్రియను ఇంకా వేగవంతం చేయాలని లక్ష్మా నాయక్ ఆదేశించారు అలాగే రబీలో పంట సాగు చేసిన రైతులందరూ ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేసుకోవాలని కోరారు. రబీలో సాగు చేసిన పంటలకు రైతులు ఇన్సూరెన్స్ ప్రీమియంను ఈనెల 31 వ తారీకు లోపల చెల్లించి బీమాకు అర్హత పొందాలని కోరారు. బీమా ప్రీమియం వివరాలు: శనగకు ఎకరాకి రూ.450, వరి పంటకి 630, మొక్కజొన్నకి 525 రూపాయలు, జొన్నలకి 315 రూపాయలు ఎకరాకి, వేరుశనగకు 480 ఎకరాకి చెల్లించి పంటలను బీమా చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బొమ్మనహాల్, శ్రీధర్ఘట్ట మరియు ఉద్యహాల్ సొసైటీ సీఈవోలు, ఆర్ ఎస్.కె సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

AP 4PG 25 12 2024 WEDNESDAY qxp_Layout 1 24-12-2024 11:26 PM Page 4



# నవ్వాను, ఏడ్చాను.. ఎన్నో కలలు కన్నా.. చివరికి , మిస్టర్ బచ్చన్ హీరోయిన్ షాకింగ్ పోస్ట్





మరికొద్దిరోజుల్లో 2024కు ఎండ్ కార్డ్ పడనుంది. పాత క్యాలెండర్ ప్లేస్‌లో కొత్త క్యాలెండర్ రానుంది. ఈ ఏడాది ఎన్నో విజయాలు, తీపి గుర్తులు, జ్ఞాపకాలు, ఆనందాలు , పరాజయాలు ఉన్నాయి. వాటన్నింటిని తలచుకుంటూ కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతోంది ప్రపంచం. సామాన్యులే కాదు ప్రముఖులకు కూడా 2024 ఎన్నో జ్ఞాపకాలను అందించింది. ఇలాంటి మెమొరీస్‌ను పంచుకున్నారు యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే.

ఈ ఏడాది తెలుగు చిత్ర పరిశ్రమలో భాగ్యశ్రీ బోర్సే అడుగుపెట్టారు. మాస్ మహారాజా రవితేజ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన మిస్టర్ బచ్చన్ సినిమాలో ఆమెకు హీరోయిన్‌గా అవకాశం దక్కింది. మంచి హైట్, వైట్ స్కిన్ టోన్ , హాట్ లుక్స్ ఉండటం భాగ్యశ్రీకి కలిసొచ్చే అంశం. మిస్టర్ బచ్చన్‌లో ఆమె అందాలను అద్భుతంగా చూపించి సినిమాకు హైప్ తీసుకొచ్చారు దర్శకుడు హరీష్ శంకర్. టీజర్, ట్రైలర్, పోస్టర్లలో భాగ్యశ్రీ నడుము, నాభి అందాలతో భాగ్యశ్రీ కుర్రాళ్లకు నిద్రలేని రాత్రులను మిగిల్చింది.

స్వాతంత్ర్య దినోత్సవం కానుకగా ఆగస్ట్ 15న రిలీజైన మిస్టర్ బచ్చన్‌కు మిక్స్‌డ్ టాక్ వచ్చింది. సినిమా కంటే పాటలే అద్భుతంగా ఉన్నాయని సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన-స్నర్లు, యూట్యూబర్లు దర్శకుడు హరీష్ శంకర్‌ను ట్రోల్ చేశారు. దీనికి హరీశ్ తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారనుకోండి అదే వేరే విషయం. అయితే మిస్టర్ బచ్చన్ రిలీజ్ కాకముందే భాగ్యశ్రీకి ఆఫర్లు క్యూకట్టాయి. అయితే తొలుత ఈ సినిమాకు ఆమె ఓకే చెప్పారు.

సినిమా రిజల్ట్ ఎలా ఉన్నా ఈ ముద్దుగుమ్మ క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. వైజయంతీ మూవీస్, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలు కొత్త నిర్మించనున్న సినిమాలలో భాగ్యశ్రీని హీరోయిన్‌గా ఎంపిక చేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే భాగ్యశ్రీ బోర్సే ఎప్పటికప్పుడు సినిమాలు, తన షోలు, ఫోటోలు, ఇతర వివరాలను అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. ట్రెండీ వేర్‌లో హాట్ హాట్ ఫోటో షూట్‌లు చేసి దానికి సంబంధించిన ఫోటోలను ఇన్‌స్టాలో షేర్ చేస్తుంటారు. కొద్దిరోజుల క్రితం వైట్ కలర్ టీ షర్ట్, బ్లూ జీన్స్ ధరించి నడుము అందాలను చూపిస్తూ భాగ్యశ్రీ చేసిన ఫోటో షూట్ ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతోంది.

తాజాగా 2024కు ఎండ్ కాడ్ పడనున్న దశలో భాగ్యశ్రీ తన ఇన్‌స్టాలో ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. 2024కి ఇంత త్వరగా ఎండ్ కార్డ్ పడుతుందంటే నమ్మలేకపోతున్నా .. కొత్త ప్రారంభంతో కొత్త ఏడాది మన ముందుకు రాబోతోందని ఆమె పేర్కొన్నారు. నేను నవ్వాను, ఏడ్చాను, ఎన్నో కలలు కన్నాను.. కష్టాలు చూశాను కానీ నేను చెప్పేది ఒక్కటే.. మీ అందరికీ నేను కృతజ్ఞురాలిని అంటూ భాగ్యశ్రీ పేర్కొన్నారు. ప్రస్తుతం ఆమె పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. కొత్త ఏడాది మీకు బాగా కలిసి రావాలని కోరుకుంటున్నామంటూ నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు.

# సినిమా

# బ్లూ కలర్ డ్రెస్‌లో రకుల్ స్టన్నింగ్ లుక్..



సాధారణంగా ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో అంతా ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో తెలిసిందే. అలాంటి ఫ్యామిలీ నుంచి వచ్చి టాప్ హీరోయిన్‌గా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్. ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్నారు రకుల్. ప్రస్తుతం తెలుగు తెరకు దూరంగా హిందీలోనే తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

10 అక్టోబర్ 1990న పంజాబీ సిక్కు కుటుంబంలో న్యూఢిల్లీలో జన్మించారు రకుల్ ప్రీత్ సింగ్. ఆమె తండ్రి కుల్వీందర్ సింగ్ ఆయన ఆర్మీలో ఆఫీసర్.. తల్లి రాజేందర్ కౌర్. ధౌలా కౌన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం, ఢిల్లీలోని జీసస్ అండ్ మేరి కాలేజీలో మ్యాథమేటిక్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు రకుల్. క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్వాన్ని తన పేరెంట్స్ నుంచే నేర్చుకున్నానని రకుల్ ఎన్నో వేదికలపై తెలిపారు ఈ ముద్దుగుమ్మ. వారే తనకు ఇన్స్పిరేషన్ అని.. జీవితంలో అనుకున్నది సాధించడానికి తనను వెన్నుతట్టి ప్రోత్సహించారని తన తల్లిదండ్రుల గురించి గొప్పగా చెబుతుంటారు.

అందరూ నటనపై ఆసక్తితోనో, ప్యాషన్‌తోనో సినీ పరిశ్రమలో అడుగుపెడుతుంటారు. అయితే రకుల్ మాత్రం కేవలం పాకెట్ మనీ కోసం ఇండస్ట్రీలో అడుగుపెట్టారట. తొలుత కన్నడంలో గిల్లి సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రకుల్.. తర్వాత మోడలింగ్‌లో దుమ్మురేపా-రు. సందీప్ కిషన్ హీరోగా నటించిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో తెలుగువారిని పలకరించారు . ఈ సినిమాలో ఆమెకు నేమ్ అండ్ ఫేమ్ వచ్చింది . వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకుంటూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. చిన్నా, పెద్దా అందరికీ రకుల్ ప్రీత్ సింగే హీరోయిన్‌గా కావాలి అన్నంతగా బలమైన ముద్రవేశారు.

టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లలోనూ ఛాన్స్‌లు పట్టేసింది రకుల్. తన సంపాదనను తెలివిగా పలు వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి రెండు చేతులా సంపాదిస్తున్నారు. బాలీవుడ్ నటుడు, నిర్మాత అయిన జాకీ భగ్నానితో కొన్నాళ్లు డేటింగ్ చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆయనను పెళ్లాడారు. ప్రస్తుతం హిందీలో దే దే ప్యార్ దే 2లో నటిస్తున్నారు. అన్షుల్ శర్మ దీనికి దర్శకుడు కాగా వచ్చే ఏడాది మార్చిలో ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు.

# రష్మిక మందన్నపై మహేష్ ఫ్యాన్స్ ఫైర్ .. అంతలా ఏం చేసిందంటే..





ఇప్పుడు ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ ఎవరైనా ఉన్నారు అంటే అది ఖచ్చితంగా నేషనల్ క్రష్ రష్మికా మందన్నానే అని చెప్పాలి. కాగా రష్మికా వరుస సెన్సేషనల్ హిట్స్‌తో తెలుగు మార్కెట్‌లోనే కాకుండా పాన్ ఇండియా లెవెల్లో పలు సినిమాలు చేస్తూ ఫుల్ గా బిజీగా ఉంది.

కాగా రష్మిక హీరోయిన్‌గా బాగానే సెటిల్ అయ్యినప్పటికీ మిగతా హీరోయిన్స్ నుంచి వేరు చేసేలా మంచి స్టార్డం ఉన్నప్పటికీ.. అదే ఇతర హీరోయిన్స్ నుంచి ఈమెని మరో విషయంలో కూడా సెపరేట్ చేస్తుంది. రష్మికకి సినీ పరిశ్రమలో ఎన్ని హిట్స్ తో మంచి ట్రాక్ రికార్డు ఉందో అదే విధంగా సోషల్ మీడియాలో కూడా పలు ట్రోల్స్, విమర్శలను తాను ఎప్పటి నుంచో ఎదుర్కొంటూ వస్తుంది.


తన లుక్స్ పరంగా కూడా ట్రోల్స్ పడేవి. రీసెంట్ గానే పుష్ప 2 ప్రమోషన్స్ లో తన లుక్ చూసి చాలా మంది మైఖేల్ జాక్సన్ లా ఉందంటూ కామెంట్స్ చేశారు. ఈ తర్వాత పీలింగ్స్ సాంగ్ లో తన హాట్ చూసి కూడా చాలా కామెంట్స్ వచ్చాయి. ఇలా రష్మిక విషయంలో మాత్రం ఎప్పటికపుడు ఏదొక అంశం సోషల్ మీడియాలో హైలైట్ అవుతుంది. కానీ లేటెస్ట్ గా మహేష్ అభిమానుల ఆగ్రహానికి రష్మిక గురయ్యింది.

తాను రీసెంట్ గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలు మర్చిపోయింది. ఆమెకి తాను లైఫ్ లో చూసిన మొదటి సినిమా ఏది అంటే తమిళ సూపర్ హిట్ చిత్రం "ఘిల్లి" అని చెప్పుకొచ్చింది. నేను ఎప్పుడు నుంచో దళపతి విజయ్ ఫ్యాన్ అని ఆ సినిమానే మొదట చూసాను అని చెప్పింది. కానీ ఈ చిత్రం మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాకి రీమేక్ అని తర్వాత తెలిసిందని చాలా కాన్ఫిడెంట్ గా చెప్పేసింది రష్మిక.

దీనితో ఈ పాయింట్ సోషల్ మీడియాలో మహేష్ ఫ్యాన్స్ కి ఆగ్రహం తెప్పింది. మహేష్ బాబు సినిమా "ఒక్కడు" కి రీమేక్ గా "ఘిల్లి"ని విజయ్ చేశారని.. దానిని కూడా రష్మిక ఇలా మార్చేయడం బాలేదు అంటూ సూపర్‌స్టార్ అభిమానులు మండిపడుతున్నారు. మినిమమ్ ఓ తెలుగు స్టార్ సినిమాల గురించి ఐడియా లేదు అన్నట్టుగా ఏకీపారేస్తున్నారు. అలాగే ఇతర నెటిజన్స్ కూడా రష్మిక ఇలా అనేసింది ఏంటి అని కూడా నవ్వుకుంటున్నారు.

నిజానికి విజయ్ .. మహేష్ బాబు చేసిన పోకిరి సినిమాని కూడా రీమేక్ చేసి తమిళ్ లో హిట్ కొట్టాడు. మరి రష్మిక ఆ రెండు సినిమాల విషయంలో కన్ఫ్యూజ్ అయ్యిందో ఏమో కానీ ఇపుడు ఇలాంటి సమాధానం చెప్పి బుక్కయ్యిపోయింది. ఘిల్లి సినిమా నుంచి చార్ట్ బస్టర్ సాంగ్ అపిడి పోడే పోడే సాంగ్ కి చాలా సార్లు డాన్స్ చేశాను అంటూ కూడా చెప్పుకొచ్చింది. మరి మహేష్ బాబుతో కూడా సరిలేరు నీకెవ్వరు అనే సినిమా చేసింది కానీ మహేష్ బాబు ఏయే సినిమాలు చేసాడో అనేది రష్మికకు తెలియకపోవడం మాత్రం ఆశ్చర్యకరం.

# బచ్చల మల్లి మూవీ రివ్యూ అండ్ రేటింగ్



చిన్నతనంలో చదువుల్లో బచ్చల మల్లి (అల్లరి నరేష్) టాప్ స్టూడెంట్ మాత్రేమే కాకుండా పదో తరగతిలో మెరిట్ స్టూడెంట్. అయితే ఓ కారణంగా తండ్రిపై విపరీతమైన ద్వేషం పెంచుకొంటాడు. తన తల్లికి తండ్రి చేసిన అన్యాయానికి మానసికంగా చలించిపోవడమే కాకుండా వీధి రౌడీగా మారిపోతాడు. మద్యం, మగువలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకొంటాడు. అలాంటి పరిస్థితుల్లో మల్లి జీవితంలోకి కావేరి (అమృత అయ్యర్) వస్తుంది.

ఉన్నత చదువులు చదువుతాడునుకొన్న మల్లీ జీవితం రోడ్డు పాలు కావడానికి కారణమేమిటి? తండ్రిపై పీకల్లోతు ద్వేషాన్ని ఎందుకు పెంచుకొన్నాడు? తండ్రిపై కోపం తన జీవితంపై ఎలాంటి ప్రభావం చూపించింది? కావేరి తన జీవితంలోకి వచ్చిన తర్వాత జరిగిన సంఘటనలు ఎఫెక్ట్ ఏమిటి? జీవితాన్ని అస్తవ్యస్తం చేసుకొన్న మల్లీ ప్రేమను కావేరి ఫ్యామిలీ అంగీకరించిందా? మల్లి జీవితం గాడిన పడిందా? పోలీస్ అధికారి లక్ష్మీ నారాయణ (రావు రమేష్), గణపతి రాజు (అచ్యుత్ కుమార్) పాత్రలు ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే బచ్చల మల్లి సినిమా కథ.

గాడి తప్పిన మల్లీ జీవితం గురించి చెప్పే ప్రయత్నంలో ఉత్తమ విద్యార్థి లైఫ్ ఎలా ఊగిసలాడిందనే పాయింట్‌తో ఎమోషనల్‌గానే దర్శకుడు సుబ్బు మంగాదేవి మొదలుపెట్టాడు. కానీ రొటీన్ సన్నివేశాలు, కొత్తదనం లేని కథ, కథనాల కారణంగా ఏదో పాత సినిమా చూస్తున్నామనే ఫీలింగ్ కల్పించినప్పటికీ.. మధ్యలో కొన్ని సీన్లు హృదయానికి టచ్ అయ్యేలా రాసుకోవడం ఆయన ప్రతిభకు అద్దం పట్టిందని చెప్పవచ్చు. రకరకాల ఎమోషన్స్‌తో ప్రీ క్లైమాక్స్ వరకు కథను లాగినట్టు అనిపించినా.. చివరి 20 నిమిషాల్లో స్టోరీని గ్రిప్పింగ్‌గా, ఎమోషనల్‌గా, గుండెను పిండేసేలా చేసిన విధానంతో ఫుల్ మార్కులు కొట్టేశాడనిపిస్తుంది.

కమెడియన్‌గా ముద్ర వేసుకొన్నప్పటికీ.. ప్రాణం, గమ్యం, శంభో శివ శంభో, మహర్షి లాంటి సినిమాలతో నటుడిగా తనలోని మరో కోణంతో విశేషంగా అభిమానులు సంపాదించుకొన్న యాక్టర్ అల్లరి నరేష్. తనలోని నటుడిని బయటకు లాగే ప్రయత్నంలో చేసిన చిత్రం బచ్చల మల్లి సినిమాగా చెప్పుకోవచ్చు. మల్లిగా తన పాత్రలో పరకాయ ప్రవేశమే చేశారనే చెప్పాలి. కమెడియన్ నరేష్‌కు ఎక్కడా పొంతనా ఉండదు. ప్రీ క్లైమాక్స్ నుంచి చివరి సీన్ వరకు సినిమాను ఓ రేంజ్‌లో నిలబెట్టడమే కాకుండా అవార్డు విన్నింగ్ ఫెర్ఫార్మెన్స్ ఇచ్చారని చెప్పవచ్చు. అల్లరి నరేష్ కెరీర్‌లో మరో బెస్ట్ మూవీగా ఈ సినిమాను చెప్పుకోవచ్చు.

సాంకేతిక విభాగాల విషయానికి వస్తే.. సినిమాటోగ్రఫి, మ్యూజిక్, యాక్షన్ కోరియోగ్రఫి ఈ సినిమాకు ప్లస్ పాయింట్స్. తుని పరిసర ప్రాంతాలను అందంగా తెరకెక్కించారు. విశాల్ చంద్రశేఖర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. పాటలు అంతగా ఆకట్టుకోలేకపోయాయి. చోటా కే ప్రసాద్ ఎడిటింగ్ సినిమాను గ్రిప్పింగ్‌గా మార్చింది. ఉత్తమ చిత్రాలను అందించే రాజేశ్ దండ అనసరించిన నిర్మాణ విలువలు బాగున్నాయి.

బచ్చల మల్లి సినిమా గురించి ఫైనల్‌గా చెప్పాలంటే.. అల్లరి నరేష్ పెర్ఫార్మెన్స్, యాక్షన్ సన్నివేశాలు, అమృత అయ్యర్‌తో ఎమోషనల్ లవ్ ట్రాక్, ప్రీ క్లైమాక్స్ నుంచి వచ్చే ఎమోషనల్ ఎపిసోడ్ సినిమాకు ప్లస్ పాయింట్స్. పాత కథే అయినప్పటికీ.. భావోద్వేగాలు కొన్ని చోట్ల బలంగా వర్కవుట్ అయ్యాయి. అచ్యుత్ కుమార్ పాత్రను మధ్యలోనే వదిలేయడం వల్ల కన్ఫ్యూజన్ రేకేత్తుతుంది. హరితేజ ట్రాక్ చాలా బాగుండటమే కాకుండా సీరియస్‌గా నడిచే కథలో కొంత వినోదాన్ని జొప్పించేలా చేసింది. మంచి కంటెంట్, పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమా. ఈ వారం థియేటర్‌లో చూడదగిన సినిమాల్లో ఒకటి. ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాలను ఇష్టపడే వారికి తప్పకుండా నచ్చుతుంది

PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com